తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం 28 జూలై 2026
పేజీలు : 8
Follow :

## వనమహోత్సవంలో భారీగా మొక్కల నాటే కార్యక్రమం

### అటవీశాఖ- సీఆర్పీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం

**భద్రాచలం జూలై 27 (జనంసాక్షి) :** వనమహోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో అటవీశాఖ, కేంద్ర రిజర్వ్ పోలీసు బలగం (సీఆర్పీఎఫ్) 141వ బెటాలియన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. సీఆర్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, జవాన్లు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ 141వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ రాజేష్ యాదవ్ మాట్లాడుతూ భావితరాల మనుగడకు అడవులు, పచ్చదనం అత్యంత అవసరమని అన్నారు. పర్యావరణ భద్రత దేశ భద్రతతో ముడిపడి ఉందని, అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ జవాన్లు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని నిర్ణీత ప్రాంతాల్లో మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని కాపాడేందుకు అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వివేక్, అటవీ క్షేత్రాధికారి వి. జస్వంత్ ప్రసాద్, భద్రాచలం అటవీశాఖ సిబ్బంది, సీఆర్పీఎఫ్ 141వ బెటాలియన్ అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.



## రైతులు అంతర్ పంటలు సాగు చేసుకోవాలి : ఎమ్మెల్యే జారె

### పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే - చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

**ములకలపల్లి, జూలై 27 జనంసాక్షి :** ఎల్ ని నో ప్రభావంతో వర్షాలు పడే సూచన తక్కువగా ఉన్నందువలన రైతులు కందులు, మినుములు వంటి అపరాలను అంతర్ పంటలుగా వేసుకోవాలని ములకలపల్లి రైతు వేదికలో సోమవారం నాడు జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రైతులకు సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించి, వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.? చాపరాలపల్లి లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం అదే గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.? గుట్టగూడెం పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ, మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ?అనంతరం ములకలపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎమ్ఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రైతులకు సబ్సిడీపై మినుములు , కందుల విత్తనాలను పంపిణీ చేశారు. రైతులు ఆధునిక పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.?పర్యటనలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతూ కోలుకున్న తన్నీరు పుష్పవతి, నల్లమౌతు నీలమ్మ, బానోతు యేసులను ఎమ్మెల్యే పరామర్శించారు. బాధితులను అధైర్యపడవద్దని, ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జహీరుద్దీన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, సర్పంచులు కొరసా చంద్రలేఖ, మడకం రవి, రాములు, కుంజా రవి, తుర్రం శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సత్యనారాయణ, ఏ ఇ శ్రీనివాస్ రావు, ఏ ఓ అరుణ్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## బడా వ్యాపారుల ఆధిపత్య పోరే ఎన్నికలకు అడ్డంకి

- ◆ ఎందుకోసం... ఎవరికోసం .. ◆ ఈ పోరులో భద్రాచలం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉనికి ప్రశ్నార్థకం..
- ◆ సామాజిక మాధ్యమాల్లో ప్రచార ఆర్భాటాలు... అసలు లక్ష్యానికి మంగళం..
- ◆ 2016 నుండి 2024 వరకు లెక్కల సంగతేంటి? ప్రశ్నిస్తున్న వ్యాపారులు..
- ◆18 నెలలుగా సాగుతున్న 'ఎన్నికల' సాగదీత... వ్యాపారులలో తీవ్ర అసంతృప్తి..



**భద్రాచలం జూలై 27 (జనంసాక్షి):** భద్రాచలం ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో బడా వ్యాపారుల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరే ఎన్నికల నిర్వహణకు ప్రధాన అడ్డంకిగా మారింది. ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం ఎదుట ఓ సభ్యుడు చేపట్టిన 'వ్యక్తిగత శాంతియుత దీక్ష' పట్టణ వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. స్వార్థ ప్రయోజనాలు, వర్గ ఆధిపత్యం కోసమే ఈ దీక్షల హడావుడి తప్ప, సాధారణ వ్యాపారుల సంక్షేమం కోసం కాదని స్థానిక వ్యాపారులు మండిపడుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం పొందేందుకు తప్ప అసలు ఈ దీక్ష ఎందుకోసం, ఎవరి కోసం చేశారో అర్థం కాక వ్యాపారులు ముక్కున వేలేసుకుంటున్నారు. అసలే అంతర్గత పోరుతో సతమతమవుతున్న ఛాంబర్ ప్రతిష్టకు ఈ ఘటన మరో మచ్చలా పరిణమించిందని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. లెక్కల మాట దేవుడెరుగు... కొసరు సమస్యలపై పోరాటాలా? ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో అసలు సమస్యలను పక్కన పెట్టి కొసరు సమస్యలపై పోరాటాలు చేస్తున్నారని వ్యాపారులు విమర్శిస్తున్నారు. ప్రధానంగా 2016 నుండి 2024 వరకు సుమారు ఎనిమిదేళ్ల ఛాంబర్ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన లెక్కలను ఇప్పటికీ తేల్చకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. నాటి కీలక పెద్దలు ఈ అంశంపై నోరు మెదపకపోవడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పారదర్శకత ఉంటే తక్షణమే ఆ లెక్కలను బహిరంగపరిచి, సభ్యులందరి ముందు పెట్టి చర్చించాలని వ్యాపార వర్గాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. 18 నెలలుగా 'ఎన్నికల' ప్రకటనలే... కార్యాచరణ శూన్యం!

నూతన కమిటీ ఎన్నికల ప్రక్రియను కేవలం ప్రకటనలు, ప్రచారానికే పరిమితం చేస్తూ అడహక్ కమిటీ పేరుతో నెలల తరబడి సాగదీస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బడా వ్యాపారుల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరే ఎన్నికల మిగతా 2లో

## అశ్వాపురం మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన

❑బీసీ హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ..

❑అంగన్వాడి నూతన భవనం ప్రారంభం..



**అశ్వాపురం జూలై 27 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం అశ్వాపురం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అశ్వాపురం గ్రామంలోని బీసీ హాస్టల్‌కు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు భూమిపూజ చేయడంతో పాటు, చింతిర్యాల గ్రామపంచాయతీ పరిధిలోని కట్టంవారి గూడెంలో రూ.12 లక్షలతో నిర్మించిన నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. అశ్వాపురం బీసీ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులకు సురక్షితమైన, మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. హాస్టళ్లలో అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రూ.15 లక్షలతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే హాస్టల్ భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అశ్వాపురం మండలానికి చెందిన ఆశా వర్కర్లు తమ సమస్యలను మిగతా 2లో

## అశ్వాపురం మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల పర్యటన

ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తదుపరి చింతిర్యాల గ్రామపంచాయతీ పరిధిలోని కట్టంవారి గూడెంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య, పోషకాహారం, సురక్షితమైన వాతావరణం అందించడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## పంచాయతీ ఎన్నికల వీడియోగ్రఫీ బిల్లులు వెంటనే చెల్లించాలి - ఎంపీడీవోకి వినతి పత్రం



**పెనుబల్లి,జులై 27 (జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల విధులలో భాగంగా వీడియోగ్రఫీ బాధ్యతలను నిర్వహించిన పెనుబల్లి మండల ఫోటోగ్రాఫర్లకు ఇప్పటి వరకు పారితోషిక బిల్లులు చెల్లించకపోవడం దారుణమని పెనుబల్లి మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోమవారం పెనుబల్లి మండల ఎంపీడీవోవీరాస్వామి కి వినతి పత్రం సమర్పించారు. ఎన్నికలు జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు బిల్లులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించామని, కావున పెండింగ్‌లో ఉన్న తమ వీడియోగ్రఫీ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. లేనియెడల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం మాజీ ఉపాధ్యక్షులు గోదా శ్రీనివాసరావు, పెనుబల్లి మండల అధ్యక్షులు కొనకళ్ళ మధు, ఉపాధ్యక్షులు సోము ఈశ్వరా చారి, మండల కార్యదర్శులు చాట్ల భద్రం, అనంతోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.15 లక్షలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం

## ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం జులై 27 (జనంసాక్షి):** అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జూనియర్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థుల చదువులు, కళాశాలలో ఉన్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ శేషుబాబు, అధ్యాపకులు ,అధికారులు, మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా , మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడా వ్యాపారుల ఆధిపత్య పోరే ఎన్నికలకు అడ్డంకి

నిర్వహణకు ప్రధాన అడ్డంకిగా మారింది.
ఆన్‌లైన్ కామర్స్, మాల్స్ ముట్టడి: ప్రస్తుతం మార్కెట్‌లో ఆన్‌లైన్ వ్యాపారాలు, పెద్ద పెద్ద మాల్స్ నుంచి రెడీమేడ్, ఎలక్ట్రానిక్స్, మెడిసిన్స్, పుస్తకాలు తదితర చిన్న, మధ్యతరగతి వ్యాపారులు తీవ్ర పోటీని ఎదుర్కొంటూ కుదేలవుతున్నారు. దిశ నిర్దేశం కరువు: వ్యాపారులకు సరైన మార్గదర్శకత్వం వహించి, వారి హక్కులను కాపాడే బలమైన కమిటీ లేక స్థానిక వ్యాపారులు అయోమయంలో పడ్డారు. ఆధిపత్య పోరు ఆపండి... సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టండి! కేవలం ప్రకటనలు ఇస్తూ, సోషల్ మీడియా పోస్టులతో కాలయాపన చేస్తే ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉనికే ప్రమాదంలో పడుతుందని స్థానిక వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. సభ్యత్వ నమోదు విస్తరణ: పట్టణంలోని వ్యాపార సంస్థలన్నింటినీ కలుపుకుని సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి. యువతకు ప్రాతినిధ్యం: నూతన రక్తాన్ని, యువ వ్యాపారులను ప్రోత్సహించడం ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిలో భద్రాచలం ఛాంబర్ ప్రాతినిధ్యాన్ని పెంచాలి. క్షేత్రస్థాయి సమన్వయం: ఆధిపత్య పోరును పక్కనబెట్టి వ్యాపారులందరి మధ్య సమన్వయం సాధించి, పారదర్శకంగా తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని పట్టణ వ్యాపార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండు నరేందర్ కి ఘన సన్మానం & శుభాకాంక్షల వెల్లువ

**జనంసాక్షి, మిర్యాలగూడ :**



కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మండల అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన గుండు నరేందర్ గౌడ్ ని మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు, సర్పంచ్ లు ఘనంగా సన్మానించారు. సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నూతన మండల, పట్టణ అధ్యక్షులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో మరియు అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నరేందర్ ని పెద్ద ఎత్తున సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పొట్టేపాక వినాయకుమార్ ఆధ్వర్యంలో వారిని సన్మానించి అభినందనలు తెలియజేసారు.

# ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం కార్పొరేషన్, జూలై- 27( జనం సాక్షి )**



ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కే. సక్కుబాయమ్మ గ్రామ సర్వే నెంబర్ 257/ఎఏ లో ఉన్న 5 ఎకరాల 26 గంటలకు జారీ చేసిన నాలా అనుమతిని రద్దుచేసి ఈ పాస్ పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామ పాలకవర్గ సభ్యులు తమ గ్రామంలో రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న అంబేద్కర్ విగ్రహం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వం స్థలంలో సురక్షితంగా మార్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపీడీవో ఖమ్మం రూరల్ మండలానికి తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పి.డి.ఎస్.యూ. ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు పరుపులు, బెడ్లు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సీహెచ్. రామ్మూర్తి , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయ వంతం చేయాలి

## ఆళ్లపల్లి మండల గిరిజన ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరు కావాలి

ఆళ్ళపల్లి జూలై 27(జనంసాక్షి )
మండల కేంద్రంలో వచ్చేనెల ఆగస్టు 9వ తారీఖున ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు హాజరుకావాలని ఆదివాసి నాయకుల సమావేశం. ఈ కార్యక్రమంలో పాయంనరసింహారావు మాట్లాడుతూ ఆళ్ల పెల్లి మండలంలో ఆగష్టు 9న జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ఆదివాసీ నాయకులు ఆదివాసీ యువకులు ఆదివాసీ మహిళలు ఆదివాసి ప్రజలు దొర,పటేల్ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు ఆదివాసీ యొక్క సంస్కృతి హక్కులు కాపాడుకోవలసిన అవసరం ఉందని 1/70 చట్టం పేసా చట్టం అటవీ హక్కుల చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని వీటిని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని తెలిపారు మన గిరిజనులను చిన్నచూపు చూసేవారిపై సహించే ప్రసక్తే ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ డబ్ల్యూ సి నాయకులు జోగా రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు కొమరం వెంకట కృష్ణ,కొమరం సతీష్,కల్తీ జోగయ్య,కల్తీ పాపయ్య,గోగ్గల బాబురావు,ఈసం సారయ్య ఊకె నరేష్, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

**హాలియా జనం సాక్షి జూలై 27**

వర్షాభావ పరిస్థితుల అనుకూలంగా లేనందువలన రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారంఅనుముల మండల పరిధిలోని

కొత్తపల్లి రైతు వేదికలో వరుస వర్షాభావ పరిస్థితులకు పరిష్కారంగా ప్రత్యామ్నాయ ప్రణాళికగా ఆరుతడి పంటల విత్తన మేళా కార్యక్రమాన్ని గౌరవ సర్పంచ్ శ్రీ అలుగుల బ్రహ్మారెడ్డి గారు మరియు ఉప సర్పంచ్ శ్రీ గార్లపాటి గోవర్ధన్ గారిచే అధికారికంగా ప్రారంభించారు.ప్రస్తుతం వరకు సరిపడని వర్షాల కారణంగా రైతులకు పంట మార్గదర్శకంగా ఆరుతడి పంటలైన కందులు, మినుములు, పెసర్లు, జొన్నలు వంటి పర్యాయ పంటలను సాగు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ వెంకన్న గారు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు (ఏఈఓలు), అలాగే మండలి రైతులలో శ్రీ బూడిద ఏసు గారు, శ్రీ బండి ఆంజనేయులు గారు, శ్రీ తిక్కల జనార్ధన్ గారు, శ్రీ పల్లె లక్ష్మారెడ్డి గారులు తదితరులు పాల్గొన్నారు.మండల వ్యవసాయ అధికారి శ్రీ వెంకన్న మాట్లాడుతూ, ప్రాదేశిక వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటలు ముందే మార్చుకోవడం వల్ల వచ్చే ఆర్థిక నష్టం తగ్గుతుందని, అందుబాటులో ఉన్న నాణ్యమైన విత్తనాలు తీసుకొని మంచి పద్ధతిలో పసిగట్టి సాగు చేయవలసినదన్నారు. రైతులకు మేళాలో లభించే విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకంగా సూచించారు.

# పచ్చని చెట్లే.. మన భావితరాల నిధులు

- ○తెలంగాణ హరితహారం'లో భాగంగా పోతునూరు నర్సరీలో ఉచితంగా మొక్కల పంపిణీ..
- ○ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పెండ్యాల సంతోష్ రావు పిలుపు

**పెద్దవూర జులై 27 (జనంసాక్షి)**

మన గ్రామాన్ని పచ్చదనంతో నింపి, ప్రకృతిని కాపాడుకోవడమే లక్ష్యంగా 'తెలంగాణ హరితహారం' కార్యక్రమంలో భాగంగా పోతునూరు గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలో పెంచిన మొక్కలను గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచ్ శ్రీ పెండ్యాల సంతోష్ రావు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ ఒక సందేశాన్ని విడుదల చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ? చెట్లు మనకు కేవలం నీడను మాత్రమే కాక, మన భావితరాలకు మంచి భవిష్యత్తును ప్రసాదిస్తాయి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.సర్పంచ్ గారి పిలుపులోని ముఖ్యాంశాలుఒకటి నరికితే వినాశనం ? ఒకటి నాటితే వికాసం ఒక చెట్టును నరికితే వేలాది ఊపిరులను కోల్పోతాము, అదే ఒక చెట్టును నాటి సంరక్షిస్తే వేలాది జీవుల ఊపిరిని కాపాడినట్లవుతుంది.భవిష్యత్తుకు పచ్చని కానుక గ్రామంలోని ప్రతి ఒక్కరూ కనీసం ఒక చెట్టునైనా నాటి, దానిని సంరక్షించి రాబోయే తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని కానుకగా ఇవ్వాలి.ఆక్సిజన్ కొనుగోలు చేసే రోజులు రాకముందే మేల్కొందాం ప్రాణవాయువును (ఆక్సిజన్) డబ్బులతో కొనుగోలు చేసే పరిస్థితి రాకముందే, మన చుట్టూ ఉన్న పరిసరాల్లో చెట్లను పెంచే అలవాటును నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ నర్సరీకి వచ్చి, తమకు కావలసిన మొక్కలను తీసుకెళ్లి తమ ఇళ్ల ప్రాంగణాల్లో మరియు ఖాళీ స్థలాల్లో నాటి ఈ హరిత యజ్ఞాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. చెట్లను పెంచుదాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం..



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 1000 నోటు పుస్తకాల పంపిణీ

### పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు



**మేళ్లచెరువు జనంసాక్షి :**

మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్షల కొరకు అవసరమైన నోటు పుస్తకాలను పూర్వ విద్యార్థులు అందజేశారు.పాఠశాల పూర్వ విద్యార్థులు పత్తిపాటి శ్రీను, కర్నాటి శంబిరెడ్డి, కన్నెబోయిన నవీంద్ర సతీష్, భూక్య కృష్ణ ల ఆర్థిక సహకారంతో సుమారు 15 వేల రూపాయలతో 1000 నోటు పుస్తకాలను కొనుగోలు చేసి పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి, రెండవ వార్డు సభ్యుడు ఇరిగల సైదిరెడ్డి, ఎలమంచమ్మ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి సమక్షంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

రామన్నపేట, జూలై 27 (జనంసాక్షి):

రామన్నపేట ఏవీఎం హై స్కూల్ కు చెందిన 1999–2000 పదవ తరగతి విద్యార్థులు సోమవారం సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనాన్ని అమృతవనంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై స్కూల్ కరస్పాండెంట్ స్వర్గీయ నాగేందర్ సతీమణి వీరమణి టీచర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను జ్ఞాపకం చేసుకున్నారు.

స్నేహితులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి వారి వృత్తి వ్యాపారాలు వారి పిల్లల చదువులను తెలుసుకొని చాలా సంతోషపడ్డారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ కలిసి వీరమణి మేడం కు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో మిర్యాల. మల్లేష్, లవణం రవి, మోటే నరసింహ,కాడే రాజేందర్, ఆకవరపు భాను,ఈతపుల ఉదయ్.లగ్గొని మహేష్,శ్రావణి, స్వప్న, సరస్వతి, విజయలక్ష్మి, బండ లింగస్వామి, ప్రవీణ్, కొండ మల్లేష్, పురషోత్తం రెడ్డి, ఐలమ్మ, అరుణ, చక్రపాణి, నదీమ్,గోరిగే రవి, రావిటి పరమేష్, అంబంటి రవి,లావణ్య, రజిత, రేణుక, రజిని తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమగ్ర అభ్యున్నతే లక్ష్యం

**-మహిళల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలి**

**-జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన**



**హుజూర్ నగర్, జూలై 27 (జనంసాక్షి):** మహిళల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా జాతీయ మహిళా సమాఖ్య పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. సోమవారం హుజూర్ నగర్ లో జాతీయ మహిళా సమాఖ్య నాలుగోవ జిల్లా మహాసభలను నిర్వహించారు. జాతీయ మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించిన తరువాత జరిగిన సభలో సృజన మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళల సమస్యలను వెను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల పరిస్థితి సమాజంలో ఇంకా సవాళ్లతో కూడుకొని ఉన్నదని వారికి విద్య, వైద్యం ఉపాధి అవకాశాలను విస్తరించాల్సిన ఆవశ్యకతను తెలిపారు. లైంగిక వేధింపులు, వివక్షతలు స్త్రీలను వదిలిపెట్టడం లేదని తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థలలో కూడా మహిళలకు సమాన అవకాశాలు వేతనాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. నేటికీ మహిళలు మాతృత్వం కోసం కెరీయర్ ని వదులుకోవాల్సి వస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మా ట్లాడుతూ స్త్రీలపై హింస, భద్రతా లోపాలు, వివక్షతలాంటి అంశాలు కొనసాగడం సమాజానికి అంత మంచిది కాదన్నారు. మహిళల అభ్యున్నతి ప్రభుత్వాలు అందిం చే సంక్షేమ పథకాల వలన సాధ్యం కాదని వారి ఆర్థిక స్వాలంబన కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ, పట్టణ అధ్యక్షురాలు యల్లావుల ఉమా, అయిలాపురం లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సింగినం పుల్లమ్మ, సుందరి పద్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, కెవిఎన్ మూర్తి, ధూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చేన్నగాని సైదులు, యల్లావుల రమేష్, జక్కుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరుల త్యాగాలు

# చిరస్మరణీయం



**భూదాన్ పోచంపల్లి, జూలై 27 (జనంసాక్షి):**

మండలంలోని దేశ్‌ముఖి తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ లో 27వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–1, యూనిట్–2 ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కల్నల్ రాజా దత్తా, ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాలు, దేశభక్తి, త్యాగాలను స్మరించుకున్నారు. యువత దేశభక్తిని పెంపొందించుకుని సైనికుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. కృష్ణవేణి, ఎన్‌సీసీ అసోసియేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ డా. పి. రూప, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎన్. పవని, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## నేడు విబిజి.రామ్ జీ - జలసిరి కార్యక్రమం పై సమీక్ష సమావేశం

**నేరేడుచర్ల జూలై 27( జనంసాక్షి):**

విబిజి.రామ్ జీ –జలసరి పనులు, ఎల్ నినో వాతావరణ పరిస్థతుల ప్రత్యామ్నాయ పంటలు సాగు మరియు ఇతర శాఖల అభివృద్ధి పనులపై మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మొదటి సమీక్షా సమావేశం నేడు ఉదయం 11.00 గంటలకు, మండల ప్రత్యేక అధికారి, వి. మోహన్ బాబు,మండల ప్రజా పరిషత్ నేరేడుచర్ల,అధ్యక్షతన, సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి వివిధ శాఖల అధికారులు,ఈ సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని, మండల స్థాయి అధికారులు ,మీ శాఖల పూర్తి ప్రగతి నివేదికలతో నిర్ణీత సమయానికి తప్పక హాజరు కావాలని కోరారు.



## సమాజ పురోగతికి బాగా చదువుతున్న విద్యార్థులే

# దిశా నిర్దేశం చేస్తారు ?

## బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హ లియా జనం సాక్షి జులై 27 : సమాజ పురోగతికి బాగా చదువుకునే విద్యార్థులే దశ దిశ మార్చగలరని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించిన మెరిట్ విద్యార్థులకు వన్ టైం స్కాలర్షిప్ అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని కనకరాజు పవిత్ర వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన సందర్భంగా, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఆమెను అభినందించారు. విద్యార్థినికి హాస్టల్ ఖర్చుల నిమిత్తం రూ.25,000 ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారు ఉన్నత విద్యలో మరింత రాణించాలని, భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే స్థాయికి చేరుకోవాలని పాండన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లుగులబ్రహ్మానందరెడ్డి బుర్రి రామిరెడ్డి సురేష స్థానికులు, విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి

○కేకే కమిటీ పేరుతో కాలయాపన వద్దు..

○ఉద్యమకారులకు న్యాయం చేయాలి

○ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య

రామన్నపేట, జూలై 27 (జనంసాక్షి ): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు సోమవారం రామన్నపేట మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీని స్వాగతిస్తున్నప్పటికీ, కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల వారీగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన హక్కులను అమలు చేయాలని, ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల నెలవారీ పింఛన్, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్నవారితో పాటు బైండోవర్ కేసులు ఎదుర్కొన్న ఉద్యమకారులను కూడా గుర్తించి వారికి న్యాయం చేయాలని, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేకంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సాంస్కృతిక విభాగం కళాకారుల సంఘం జిల్లా కన్వీనర్ గంధమల్ల వెంకటేశం, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు రెబ్బాసు రాములు, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దం యాదగిరి, సీపీఐ మండల మాజీ కార్యదర్శి గంగాపురం యాదయ్య, స్థానికం చీఫ్ ఎడిటర్ డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి ఇమామ్, మాజీ ఉపాధ్యక్షుడు మద్దెగల్ల నరసింహ, కైరంకొండ సంతోష్, ఎర్ర రమేష్ గౌడ్, పెండెం రవీందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ అభివృద్ధే లక్ష్యం

సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట పట్టణ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 9వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీపై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ నుంచి మంజూరైన రూ.5 లక్షల నిధులతో చేపడుతున్న ఈ పనుల ద్వారా స్థానికుల రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న, నాయకులు బంటు చొక్కయ్య, మన్నెం మల్లేష్, కోడి శివ, జానయ్య, వీరమల్ల రవి చరణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి

నేరేడుచర్ల జూలై 27 (జనంసాక్షి) : లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అధ్యక్షులు షేక్. యూసుఫ్ అధ్యక్షతన భారతరత్న,మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు,చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కలాం ఆశయాలు, మార్గదర్శకాలను అనుసరిస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు ఆర్. అంజయ్య,ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, మూలగుండ్ల వెంకట్ రెడ్డి,సభ్యులు రుపావత్ బాలు, మహేంద్ర,కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును సంరక్షిస్తేనే భావితరాలకు భద్రత

సూర్యాపేట (జనంసాక్షి): వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణపై యువతలో అవగాహన పెంపొందించడం ద్వారానే జల భద్రత సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి అన్నారు. జాతీయ జల మిషన్, స్వచ్ఛ సర్వేక్షణ్ 2025–26 కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాచ్ ది రైన్ వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శన, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ నీటి సంరక్షణ అవసరాన్ని వివరించారు. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో, ప్రతి విద్యాసంస్థలో, ప్రతి కార్యాలయంలో వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం కాలానుగుణ అవసరమని తెలిపారు. విద్యార్థుల్లో నీటి సంరక్షణపై చైతన్యం పెంపొందించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు. నీటి వృథాను నివారించడం, వర్షపు నీటిని సద్వినియోగం



చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆడెపు రమేష్, వైస్ ప్రిన్సిపల్ డా.జి.నీలమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.నవీన్ కుమార్, చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డు అధికారి నరేష్, అధ్యాపకులు, మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి

# కృషి చేయాలి

## యువజన మండల అధ్యక్షులు బట్టే సంతోష్

రామన్నపేట, జూలై 27 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భట్టే సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం, తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగు రఘుమారెడ్డి సహకారంతో సభ్యులను నియమించినట్లు బట్టె సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా నియమితులైన గ్రామ అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని టవర్ ఎక్కిన యువకుడు

జనంసాక్షి, మిర్యాలగూడ : నిరుపేదనైన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సెల్ ఫోన్ టవర్ ఎక్కిన సంఘటన మిర్యాలగూడ లో చోటుచేసుకున్నది.. మిర్యాలగూడ పట్టణం



చైతన్య నగర్ కాలనీ కి చెందిన షేక్ యూనస్ అనే యువకుడు సోమవారం నాడు ఎన్నెస్పి డివిజన్ కార్యాలయం వద్ద గల సెల్ టవర్ ఎక్కడం జరిగింది. గమనించిన స్థానికులు టూ టౌన్ పోలీస్ లకు సమాచారం అందించగా టూ టౌన్ సీఐ సోమనర్సయ్య, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ లు అక్కడికి చేరుకొని అతనితో మాట్లాడగా నిరుపేద నైన తనకు ఉండటానికి ఇల్లు లేదని ప్రభుత్వం తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరాడు. పోలీసులు అతనికి నచ్చచెప్పి అతనిని కిందకు దించారు. అనంతరం అతనిని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.





## ఎస్సీలకు అన్ని ఎన్నికల్లో 15% రిజర్వేషన్లు అమలు చేయాలి

### బీజేపీ ఎస్సీ మోర్చ డిమాండ్

**నల్గొండ, జూలై 27,(జనం సాక్షి):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకురీ నర్సింహ మాట్లాడుతూ, ఎస్సీ వర్గాలకు ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో అమలు చేస్తున్నట్లుగానే అన్ని ఎన్నికల్లోనూ జనాభా ప్రాతిపదికన 15 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తమ విజ్ఞప్తిని పంపించాలని కోరారు.ఎస్సీ వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇన్‌చార్జి వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, సీనియర్ నాయకులు చింత ముత్యాలరావు, మాజీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జాని, బలరాం దాసరి ఈశ్వర్, ఉబ్బపల్లి నాగరాజు, చింతపల్లి వెంకన్న, చిత్రం ఉదయ్, గునుగుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## సహాయానికి ఆదుకోవడానికి హద్దులు ఉంటాయా!

**నా నియోజకవర్గంలో నీకేం పని అనడం అహంకారానికి ప్రతీక...**
**ఎందరినో రాజకీయంగా ప్రోత్సహించి నాయకులను చేసిన కోమటిరెడ్డి బ్రదర్**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నవీన్ కుమార్**



**రామన్నపేట, జూలై 27 (జనంసాక్షి ):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని ఆదుకోవడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ముందుంటారు. వారు చేసే సహాయానికి, ఆదుకోవడానికి హద్దులు సరిహద్దులు ఉంటాయా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నవీన్ కుమార్ ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహాయం కోసం వచ్చి వారిని పార్టీ వాళ్ళ.. కాదా అని చూడకుండా సహాయం చేసే మంచి గుణం ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఎంతోమందికి రాజకీయంగా రాజకీయ జీవితాన్ని, రాజకీయ మనుగడను అందించాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వచ్చే వారికి మార్గాలను చూపించిన మహా నాయకులు అని అన్నారు. నా నియోజకవర్గంలో నీకేం పని అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అనడం సరైనది కాదని, ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి, గెలిపించిన రాజగోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యే సామెల్ మరవడం తగదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి చాలామంది వారిని సహాయం అడగడం కోసం, ఆదుకోవాలని వచ్చిన క్రమంలో అందరికీ సాయం చేస్తున్నారని అలాంటి అంశాలను కూడా తప్పు పట్టొద్దని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, మీరు సహాయం చేయకపోగా ఇతరులు సహాయం చేస్తే ఓర్వడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారని ఆయన అన్నారు. గతంలో మనమేంటో... ఇప్పుడు మనమేంటో తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ వారు చేసిన కృషి ఉమ్మడి నల్గొండ జిల్లా కి తలమానికమని ఆయన తెలిపారు.

## రైతులు మెట్ట పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

### మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్



**రామన్నపేట, జూలై 27 (జనంసాక్షి):** ఎల్‌నినో వాతావరణ మార్పుల ప్రభావం నేపథ్యంలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మెట్ట (వర్షాధార) పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విత్తనమేల కార్యక్రమాన్ని పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రామన్నపేట ఉప సర్పంచ్ మోటె రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు తెలిపారు.రైతుల సౌకర్యార్థం అవసరమైన మెట్ట పంటల విత్తనాలను సంబంధిత రైతు వేదికలలో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు . చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన రైతులు స్వల్పకాలికంగా పండే కందులు, మినుములు కూరగాయల సాగు చేయాలని సూచించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సకాలంలో విత్తనాలను పొందడంతో పాటు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని కోరారు.అధిక సమాచారం కోసం సమీప వ్యవసాయ అధికారి, రైతు వేదికను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, నాసర్, నోముల ప్రవీణ్ కుమార్, రైతులు ఉప్పలయ్య, యాదాసు రాములు, యాదమ్మ,సరిత నరసింహ వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. శ్రీనివాస్, పి.శ్రీనివాస్, వి.కీర్తన,ఈ.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు దరఖాస్తుల గడువు పొడిగింపు

**నల్లగొండ, జూలై 27,(జనం సాక్షి):** 2027–28 సంవత్సరానికి అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణ కోసం నల్లగొండ జిల్లాకు చెందిన బీసీ వర్గాల లా గ్రాడ్యుయేట్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్‌కు స్పందన లేకపోవడంతో దరఖాస్తుల గడువును జూలై 27 నుంచి ఆగస్టు 11, 2026 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు ఏదైనా ఫ్యాకల్టీలో బేసిక్ డిగ్రీతో పాటు యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. వయస్సు 24 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించరాదు. ఇదివరకు కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లయితే అర్హత ఉండదు.ఎంపికైన నలుగురు అభ్యర్థులకు జిల్లా న్యాయస్థానంలోని ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల వద్ద మూడేళ్లపాటు శిక్షణ కల్పిస్తారు. శిక్షణ కాలంలో నెలకు రూ.1,000 స్టైఫండ్, అడ్వకేట్ ఎన్‌రోల్‌మెంట్ ఫీజుగా రూ.85, లా పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.3,000 ఆర్థిక సహాయం అందజేస్తారు.ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారంతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు, స్థానిక, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, డిగ్రీ, లా డిగ్రీ ప్రొవిజనల్, కన్సాలిడేటెడ్ మార్క్స్ మెమో తదితర పత్రాలను జత చేసి ఆగస్టు 11, 2026లోగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయం, నల్లగొండలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నేరేడుచర్లలో మెడికల్ షాపులపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక తనిఖీలు

**నిబంధనలు ఉల్లంఘించిన ఒక మెడికల్ షాపుకు నోటీసులు జారీ**

**నేరేడుచర్ల, జూలై 27 (జనంసాక్షి):** పట్టణంలోని మెడికల్ షాపుల్లో నిబంధనల ఉల్లంఘనలపై ప్రచురితమైన కథనానికి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ శాఖ స్పందించింది. జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సురేందర్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో ఒక మెడికల్ షాపు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాల్సిన కనీస కొలతలు పాటించలేదని గుర్తించిన అధికారులు, సంబంధిత యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. కొలతలు, బిల్లులు, రిజిస్టర్లు తప్పనిసరి, మెడికల్ షాపులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ప్రతి మందుల విక్రయానికి బిల్లు ఇవ్వడం తప్పనిసరి అని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సురేందర్ తెలిపారు. హెచ్-1 వంటి నియంత్రిత మందుల విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించే మెడికల్ షాపులపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే లైసెన్సులు కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో



ఉంచుకొని ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.



## అంగీకరించిన అంశాలను అమలు చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** సమ్మె సందర్భంగా ఈడీ అధికారులతో జరిగిన చర్చల్లో అంగీకరించిన అంశాలు నేటి వరకు అమలుకు నోచుకోలేదని, వెంటనే అమలు చేసే విధంగా యాజమాన్యం చొరవ చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయు రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు.సోమవారం సంఘ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా డిపో వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈడీల కమిటి కార్మిక సంఘాలతో జరిగిన చర్చలు రెండు నెలలకు పైబడుతున్న నేటి వరకు అమలు చేయలేదని అన్నారు.ప్రభుత్వం అంగీకరించిన 80 శాతం అలవెన్స్ లను అమలు చేయాలని,బ్రెడ్ విన్నర్ స్కీమ్ కార్మికులకు వెంటనే రెగ్యులర్ ఆర్డర్ ఇవ్వాలని,సంపూర్ణ ఉద్యోగ భద్రత కమిటీని ఏర్పాటు చేసి అతి త్వరగా ఉద్యోగ భద్రత ఆర్డర్ ని జారీ చేయాలని అన్నారు.జూనియర్ అసిస్టెంట్ పరీక్ష పాసైన కండక్టర్, డ్రైవర్,మెకానికులు ఎప్పుడు పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారని ఎదురు చూస్తున్నారని అన్నారు.అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ డిపో అధ్యక్ష, కార్యదర్శులు రవి,లక్ష్మయ్య, డిపో కోశాధికారి వేల్పుల వెంకన్న, సహాయ కార్యదర్శి కె.నాగరాజు, నాయకులు జివిల్ రావు,ఇంద్ర సైదులు,నరేష్, కొమరయ్య, సంధ్యా, బేగం, శ్రీనివాస్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆరుతడి పంటలనే పండించాలి

### మండల వ్యవసాయ అధికారి జానకిరాములు

**కొండమల్లేపల్లి, జులై 26 (జనంసాక్షి):** ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గుముఖం పడుతున్న కారణంగా మండల రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎర్రంశెట్టి జానకిరాములు రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పుడు తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు సాగు చేయడం రైతులకు ఎంతో మేలు అని అన్నారు. పెసర్లు, మినుములు, కందులు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు మరియు లాభాలు పొందవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మల్లేష్, తులసి, మాధురి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ అధ్యాపకులను ఉద్యమకారులుగా గుర్తించాలి: బోయల వెంకట్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రైవేట్ అధ్యాపకులు పోషించిన పాత్రను ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని తెలంగాణ ప్రైవేట్ టెక్నికల్ అండ్ అకాడమిక్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీపీటీఏటీఎల్ఏ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బోయల వెంకట్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రైవేట్ అధ్యాపకుల సేవలు, త్యాగాలు సువర్ణాక్షరాలతో లిఖించదగినవని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో వారిని విస్మరించరాదని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో ప్రైవేట్ అధ్యాపకులు తమ ఉద్యోగాలు, ఉపాధిని సైతం పక్కనపెట్టి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని బోయల వెంకట్ గుర్తు చేశారు. విద్యార్థుల్లో తెలంగాణ ఆత్మగౌరవ భావనను పెంపొందించడంలోనే కాకుండా మేధావులు, ప్రజాసంఘాలు, వివిధ వర్గాలను ఉద్యమం వైపు సమీకరించడంలోనూ వారు విశేష కృషి చేశారని అన్నారు. దీక్షలు, ధర్నాలు, ఆందోళనల ద్వారా రాష్ట్ర సాధనకు ప్రైవేట్ అధ్యాపకులు అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అసలైన ఉద్యమ ూకారులను గుర్తించే ప్రక్రియను ప్రారంభించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్న ఆయన, గతంలో టీజీపీఎల్ఏ, టీఎల్ఎఫ్ వంటి సంస్థల ద్వారా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్రైవేట్ అధ్యాపకులందరినీ ఎలాంటి షరతులు లేకుండా అధికారికంగా తెలంగాణ ఉద్యమ కారులుగా గుర్తించి వారికి సముచిత గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో చేసిన త్యాగాలకు తగిన గుర్తింపు లభించినప్పుడే సామాజిక న్యాయం జరిగినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నట్లు బోయల వెంకట్ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రొఫెసర్ ఎం. కోదండరాం, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామిలను వరంగల్‌కు ఆహ్వానించి త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సమావేశంలో ప్రైవేట్ అధ్యాపకుల డిమాండ్లపై విస్తృతంగా చర్చించి, ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్లే కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. తెలంగాణఉద్యమంలో పాల్గొన్న ప్రైవేట్ అధ్యాపకులు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని బోయల వెంకట్ పిలుపునిచ్చారు. ప్రైవేట్ అధ్యాపకుల హక్కుల సాధనకు చేపట్టనున్న ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# చదువే జీవిత వ్యసనం కావాలి

**ఖమ్మం కార్పొరేషన్, జులై 27 (జనంసాక్షి)**
జీవితం లో స్థిరపడాలంటే చదువే విద్యార్థులకు వ్యసనంగా ఉండాలని జీవి తం లో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఖమ్మం ప్రొహిబిషన్డ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి విద్యార్థులకు సూచించారు.సోమవారంనాడు ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఎన్ సిసి-ఎన్ ఎస్.ఎస్-ప్రొహిబిషన్డ ఎక్సైజ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి అధ్యక్షతన గంజాయి మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. దేశ మానవీయ వనరుని కోల్పోతామన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.క్రృష్ణ మాట్లాడుతూ గంజాయి కేసులో పట్టుబడితే పదినుంచి ఇరవై సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారని హెచ్చరించారు.ఏదైనా సమాచారం తెలిస్తే తమకు తెలపాలని సూచించారు.కార్యక్రమంలో సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.సీహెచ్ శ్రీనివాస్, యాంటీ డ్రగ్ కమిటీ కోఆర్డినేటర్ డా.మౌలానా కరీం, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాసునంద,ఎన్.సీసి ఆఫీసర్ డా.ఓంకార్,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య,డా.ఎం.వి.రమణ డా.ధర్మయ్య , ఎక్సైజ్ సిబ్బంది, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు పూర్తి చేయాలని కలెక్టర్‌కు సీపీఎం వినతి

**బూర్గంపహాడ్ జూలై 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం టేకులచెరువు గ్రామానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి వెంటనే కేటాయించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి హౌసింగ్ అధికారులకు నెల రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గడువులోగా ఇళ్లు అందజేయకపోతే ప్రకటించిన లబ్ధిదారులకే ఇళ్లను కేటాయించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, బోల్ల శ్రీశైలం, జక్కుల రాంబాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న మిత్రునికి అండగా

- ◆భారంగా మారిన కుమారుని వైద్య ఖర్చులు
- ◆ఆ తండ్రి బాధను తెలుసుకున్న మిత్రులు
- ◆వైద్య ఖర్చులకోసం రూ.1,03,500 లు ఆర్థిక సహాయం
- ◆మిత్రుని సహకారంతో సీఎం సహాయనిధి రూ.5 లక్షలు ఎల్ ఓ సీ మంజూరు

**పెనుబల్లి, జులై 27(జనం సాక్షి)"**
ఆపత్కాలే తు సంప్రాప్తే యన్మిత్రం మిత్రమేవ తత్" ఈ సంస్కృత శ్లోకానికి కష్టాలు లేదా ఆపద వచ్చినప్పుడు వెన్నంటి ఉండి సహాయం చేసే వాడే నిజమైన స్నేహితుడు అని అర్థం. ఈ శ్లోకానికి భావం ఓ స్నేహ బృందానికి నిలువెత్తు నిదర్శనం.. తన స్నేహితుల్లో ఎవరికైనా ఆపద వస్తే వెంటనే సహచర్లు స్పందిస్తారు. ఆ ఆపదను ఆ కష్టాన్ని దాదాపు గట్టెక్కించడానికి తమ శాయశక్తిలా కృషి చేస్తారు. ఏ మిత్రుడు కైనా ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే తక్షణమే ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడతారు. ఈ మిత్రులను చూస్తే చూడ ముచ్చటగా ఉంటుంది. అదే ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీ ఎం బంజర హై స్కూల్ పదో తరగతి పూర్వ విద్యార్థుల స్నేహబంధం. 1984-85 విద్యా సంవత్సరంలో కలిసి పదో తరగతి చదువుకున్న సుమారు 100 మంది విద్యార్థులు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతూనే ఉన్నది. తమ స్నేహితులలో ఎవరికైనా ఆపదలు, కష్టాలు వచ్చినప్పుడు మిత్రమా మేము ఉన్నాము అంటూ ఆ మిత్రునికి అండగా నిలబడతారు. ఇటీవల తమ మిత్రుడైన సింగిశాల ఏసురావు కుమారుడు ప్రకాష్ కు కాలు శస్త్ర చికిత్సకు అంచనా వ్యయం 12 లక్షల రూపాయల బిల్లు కావడంతో విషయం తెలుసుకున్న మిత్రులు చేయూతను అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఐదు లక్షల రూపాయలు సాయం పొందటానికి మిత్రుడు సోమరాజు సీతారామారావు సహాయపడ్డారు. మిగిలిన మిత్రులు కొద్ది రోజుల్లోనే 1, 03,500 రూపాయల అందించి ఆత్మస్థైర్యాన్ని కలిగించారు.



# పినపాక నూతన ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావు

**పినపాక, జూలై 27(జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల ఎంపీఓ గా ఎం. వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అధికారులు, సర్పంచులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండలంలోని గ్రామాలు, వీధులను పారిశుధ్యం, తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# వాడపల్లి వెంకన్న దర్శనానికి టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సేవలు..

**బూర్గంపహాడ్ జూలై 27 (జనంసాక్షి)**



కలియుగ దైవంగా, కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా, "ఏడు వారాల వెంకన్న"గా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో ప్రత్యేక బస్సు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రతి శుక్రవారం రాత్రి 10 గంటలకు భద్రాచలం బస్‌స్టాండ్ నుంచి డీలక్స్ బస్సు (సర్వీస్ నంబర్: 98711) వాడపల్లికి బయలుదేరుతుందని డిపో మేనేజర్ పి. జంగయ్య తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసుకు వెళ్లిరావడానికి ఒక్కో ప్రయాణికుడికి టికెట్ ఛార్జీ రూ.1,000గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంతో పాటు చర్ల, దుమ్ముగూడెం, ఎటపాక, బూర్గంపహాడ్, కుక్కునూరు, వేలేరుపాడు, అశ్వారావుపేట మండలాల భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఒకే గ్రామం నుంచి కనీసం 40 మంది భక్తులు ఉంటే వారి గ్రామం నుంచే ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. భక్తుల కోరిక మేరకు వరుసగా ఏడు వారాల పాటు ప్రత్యేక బస్సు సేవలను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు.మరిన్ని వివరాల కోసం టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం స్టేషన్ మేనేజర్‌ను 95539 90399 నంబర్‌లో సంప్రదించాలని డిపో మేనేజర్ పి. జంగయ్య సూచించారు.

# ఏఎంసీ సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం అమలు చేయాలి

## - సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న డిమాండ్

**బూర్గంపహాడ్ జూలై 27 (జనంసాక్షి):**రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు నెలకు రూ.19 వేల కనీస వేతనం అమలు చేసి, బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల సాంబయ్య అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 192 వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో సుమారు 1,200 మంది సెక్యూరిటీ గార్డులు మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్నప్పటికీ కనీస వేతనాలు, బకాయిలు, పదవీ విరమణ ప్రయోజనాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. అలాగే పదవీ విరమణ చేసిన గార్డులకు రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయడంతో పాటు, మరణ, ప్రమాద, వైద్య సహాయంతో కూడిన సంక్షేమ పథకాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.



### నియోజకవర్గంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసమే

## కాంగ్రెస్లో గ్రూపులు ప్రోత్సహించడం సరికాదు

మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్

తుంగతుర్తి జులై 27 (జనం సాక్షి) నియోజకవర్గంలోవ్యక్తిగత ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ పార్టీలో కొందరు పనిచేస్తూ గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని తుంగతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, పార్టీలో కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం గ్రూపు రాజకీయాలు సృష్టించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసే నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు, ఎమ్మెల్యే మందుల సామేల్ నాయకత్వం లోనే తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు తదితర రంగాల్లో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఎమ్మెల్యే మందుల సామేల్కే దక్కుతుందని కొనియాడారు.తుంగతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం తిరుమలగిరి లో జరిగిన చిన్న సమస్యను ఎమ్మెల్యే పై రుద్దడం సబబు కాదని అన్నారు.పార్టీ శ్రేణులు అలాంటి పుకార్లను నమ్మకుండా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మందుల సామేల్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.నాయకుల మధ్య సమన్వయంతో పార్టీని మరింత పటిష్టం చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రేగటి రవి గౌడ్ పిలుపునిచ్చారు. తుంగతుర్తి



మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, వ్యక్తిగత విభేదాలకు తావు ఇవ్వకుండా ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే మందుల సామేల్ పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే అందరి లక్ష్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షు బికోజీ, పార్టీ నాయకులు పోలేపాక రామచంద్రు, చింతకుంట్ల రేగటి వెంకటేష్, దాసరి శ్రీను, కొండ రాజు,అనూక్, గుండగాని మహేందర్, దీప్లా నాయక్, మాచర్ల అనిల్, రామ్ కోటి, నాగరాజు, బత్తుల జలంధర్, అబ్దుల్, బొంకురి నాగయ్య,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను పగడ్బందీగా అమలు చేయాలి

వలిగొండ, జులై 27 (జనంసాక్షి) పేద ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని మండల ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాధ రావు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, పారిశుధ్య పనులు, చేపట్టారు వలిసిన పనులు, కూలీల సమీకరణ, స్వచ్ఛ భారత్, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులు, వన మహోత్సవం పలు అంశాలపై అధికారులకు సమీక్ష నిర్వహించి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, ఎంపీఓ ప్రేమలత, పి ఆర్ ఏ ఈ సందీప్ రెడ్డి, హౌసింగ్ ఏ ఈ లు కిరణ్, అశోక్, ఏ పి ఓ పరుశురాములు, ఏ పి ఎం అంజయ్య, పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్లగొండ,జులై 27,(జనం సాక్షి): ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించడం ప్రతి శాఖాధికారి బాధ్యత అని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్లో ఉండకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అధికారులందరూ సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు తమ శాఖల నెలవారీ ప్రగతి నివేదికలను (మంత్లీ ప్రోగ్రెస్ రిపోర్ట్) ఆగస్టు 3లోగా జిల్లా ప్రణాళిక అధికారి (సీపీఓ)కి సమర్పించాలని ఆదేశించారు.మహాలక్ష్మి, చేయూత, ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి తదితర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పురోగతిపై నివేదికలను కూడా ఆగస్టు 3లోపు అందజేయాలని తెలిపారు.జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని,భూ-భారతి చట్టం నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ భూములను గుర్తించి పరిరక్షించాలని తహశీల్దార్లను ఆదేశించారు. గ్రామపంచాయతీలు,కమ్యూనిటీ హాళ్లు, జాతీయ రహదారులు, ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన భూముల వివరాలను పరిశీలించి, సంబంధిత చట్టంలోని నిబంధనల ప్రకారం అవసరమైన గెజిట్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తులు అందగా,వాటిలో రెవెన్యూ శాఖకు 77, ఇతర శాఖలకు 42 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.



## చదువుతో పాటు క్రీడల్లోనూ మా విద్యార్థులే మేటి

- రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి అభినందనలు
- జిల్లా స్థాయిలో సత్తా చాటిన ముత్తిరెడ్డిగూడెం మానస విద్యా మందిర్ విద్యార్థులు

మోటకొండూరు,జులై 27 (జనం సాక్షి): చదువుతో పాటు క్రీడల్లోనూ తమ విద్యార్థులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని మానస విద్యా మందిర్ హై స్కూల్ (బిఎంఆర్ఎస్) చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో గల మానస విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ అపూర్వ విజయం తమ పాఠశాలకు, ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణమని మల్లారెడ్డి కొనియాడారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో తమ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఏ. హార్దిక్ రెడ్డి, ఎం. వర్షిత్ రెడ్డి, ఆర్. మోక్ష, జె. అశ్వత్, పి. నిహారిక, ఎస్. శివకుమార్, బి. ఆర్యన్ లను చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. రాబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లోనూ వీరు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, మరిన్ని విజయాలు



సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చైర్మన్ మల్లారెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సోనీ, పి ఈ టి శ్రీలత, నవనీత, అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన ఎపేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల దే.. ఎమ్మెల్యే బత్తుల

జనంసాక్షి, మిర్యాలగూడ : రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవానికి అందేలా చూసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మీద ఉన్నదని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నాడు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో నూతనంగా నియమితులైన మండల, పట్టణ అధ్యక్షులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నూతన మండల, పట్టణ అధ్యక్షులు ఈ అవకాశాన్ని బాధ్యత గా భావించి గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం చెయ్యడానికి, పార్టీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించి వారిని సమన్వయం చేసి ప్రతి నిత్యం ప్రజలు మధ్యే ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం గా పనిచేయాలని అన్నారు. వ్యక్తిగత ప్రతిష్ట కన్నా, వ్యక్తిగత ప్రయోజనాల కన్నా పార్టీ గొప్పదని, పార్టీ ప్రయోజనాల కోసమే, పార్టీ



బలోపేతం కోసమే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త పని చెయ్యాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ లో కష్ట పడి పనిచేసిన ప్రతి వ్యక్తి ని గుర్తుంచి న్యాయం చేస్తామని అన్నారు. అనంతరం నూతన మండల, పట్టణ అధ్యక్షుల ను సన్మానించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చిలుకూరు బాలకృష్ణ, స్కైలాబ్ నాయక్,గాయం ఉపేందర్ రెడ్డి, పొదిల శ్రీనివాస్,గుడిపాటి నవీన్, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సర్పంచ్ లు, వార్డ్ ఇంచార్జి లు పాల్గొన్నారు.



## దమ్మక్క సేవా యాత్రకు రావాలని ఐటీడీఏ పీవోకు దేవస్థానం అధికారుల ఆహ్వానం

భద్రాచలం జూలై 27 (జనంసాక్షి)
భద్రాచలంలో ఈ నెల 29న శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించ నున్న పోకల దమ్మక్క సేవా యాత్రకు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ను సోమవారం దేవస్థానం అధికారులు ఆహ్వానించారు. దేవస్థానం ఏఈవో భవాని రామకృష్ణ, అర్చక స్వాములు సోమవారం పీవో చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే పోకల దమ్మక్క సేవా యాత్రలో పాల్గొనాలని అధికారికంగా అర్చక స్వాములు మంత్రోచ్ఛారణ లతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలతో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి అనుగ్రహానికి పాత్రురాలు అయిన అభినవభక్త శబరి పోకల దమ్మక్క అని, ప్రత్యేకంగా పోకల దమ్మక్క యాత్రకు వివిధ గ్రామాల నుండి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నందున సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనో భావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా సేవ యాత్ర సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున దేవ



స్థానం అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు శ్రీనివాసరెడ్డి, అర్చక స్వాములు విష్ణు, ఎస్ వి మదనమోహన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## బి ఎల్ ఏ లు సైనికుల్లా పనిచేయాలి

### ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

భద్రాచలం జూలై 27 (జనంసాక్షి)
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఏ లు) అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 3వ తేదీ వరకు కేవలం ఎనిమిది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ప్రతి బిఎల్ఏ ఒక సైనికుడిలా బాధ్యతతో పనిచేస్తూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేసి, కార్యకర్త లంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మూడు మండలాలకు చెందిన బి ఎల్ ఎ లు, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో

# గురు పూర్ణిమ మహోత్సవం

భద్రాచలం జూలై 27 (జనంసాక్షి)



భద్రాచలంలోని శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. ఉదయం 6 గంటలకు బాబా వారికి భక్తుల చేత పాలాభిషేకం, అనంతరం ప్రత్యేక పూల అలంకరణ, హారతి, ప్రసాద వినియోగం, సర్వదర్శనం, మధ్యాహ్నం 12 గంటలకు బాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే సాయంత్రం ఐదున్నర గంటల నుండి విజయవాడ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు రాత్రి 8 గంటలకు పల్లకి సేవ, నిత్య హారతులతో గురుపూర్ణిమ మహోత్సవం ఘనంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రావికంపాడులో రెండు కుటుంబాలకు

## మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆర్థిక సాయం

చంద్రుగొండ, జూలై 27(జనంసాక్షి):



చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామం లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన మేలీనాటి భాగ్యమ్మ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఆమె కుమారుడు మేలీనాటి కిరణ్కు ?5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఇటీవల వివాహం జరిగిన కాకటి సుదర్శన్ కుమార్తె భారతి కుటుంబానికి కూడా ?5,000 ఆర్థిక సాయం పంపించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల రంగయ్య, జిల్లా నాయకులు భూపతి రమేష్, ఇమ్మడి ముత్తేశ్వరరావు (జగన్), సొసైటీ డైరెక్టర్ తలారి సాయమ్మ, పెండ్యాల పాపారావు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మంద అనిల్, గ్రామ నాయకులు ఇనుముల బాబు, నూతలపాటి వీరభద్రం, ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఆనంగి వెంకటేష్, నూతలపాటి వెంకటేశ్వర్లు, కెక్కెర్ల వెంకటేశ్వర్లు, మద్దిబోయిన నడిపి వీరయ్య, సరికొండ చిన్న వెంకటేశ్వర్లురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నీనో ప్రభావం-జలసిరి పెంపుపై

## రేపు మండల స్థాయి అవగాహన: ఎంపీడీవో సునీత

నూతనకల్ జూలై 27(జనంసాక్షి)



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎల్ నీనో ప్రభావం- జలసిరి వర్క్ పై అధికారులకు సర్పంచ్ లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సునీత వివరిస్తూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం మంగళవారం మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి అందరూ మండల స్థాయి అధికారులు, సర్పంచ్ లు, ఏఈ పంచాయతీరాజ్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శులు, విబిజి రాంజీ సిబ్బంది తదితరులు హాజరుకావాలని వారు తెలిపారు.

## కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో

## ప్రజావాణి కార్యక్రమం

కల్లూరుజూలై 27(జనం సాక్షి)
కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. ప్రజల నుంచి వస్తున్న వివిధ సమస్యలు, అర్జీలను నేరుగా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు రెవెన్యూ, అభివృద్ధి ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలపై వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్వయంగా ఫిర్యాదులు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగాసబ్ కలెక్టర్ మాట్లాడుతూప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి, చట్టపరిధిలో వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రాధాన్యత క్రమంలో అర్జీలకు తగిన పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు.




## తోగూడెం అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

◆సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి : కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

◆సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్




కొత్తగూడెం క్రైమ్ ,జూలై 27(జనం సాక్షి):
పాల్వంచ మండలం తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ వ్యవహారంపై తక్షణమే సమగ్ర, స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ (ఎఈఆఎ)ను భారీ ఎత్తున ముట్టడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి అక్రమ మైనింగ్‌కు సంబంధించిన సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్,జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, 29-06-2026న ఇదే అంశంపై జిల్లా కలెక్టర్‌కు సమగ్ర వినతిపత్రం సమర్పించి నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో ప్రజాస్వామ్య పద్ధతిలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కారణంగా ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, గిరిజనుల హక్కులు ఉల్లంఘించ బడుతున్నాయని, సహజ వనరులు మరియు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకొని గిరిజనుల హక్కులు, సహజ వనరులు, పర్యావరణం మరియు ప్రభుత్వ ఆదాయాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమానికి భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ రమేష్ నాయక్, బోడ సీతారాం నాయక్, రమేష్ నాయక్, వైరా ఇన్చార్జి గణేష్ నాయక్, పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ కార్తీక్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధర్మ సోత్ పవన్ కళ్యాణ్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు, గిరిజన నాయకులు, యువజన ప్రతి నిధులు, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీతులు చెప్పిన వారే గోతులు తీస్తున్నారు

## ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తా: పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 27( జనం సాక్షి )** గతంలో తప్పుడు ఆరోపణలు చేసిన వారే ఇప్పుడు అరాచకాలు చేస్తున్నారని,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై గతంలో అరాచకాలు, అక్రమాలు జరిగాయని తప్పుడు ఆరోపణలు చేసిన వారు, ప్రస్తుతం అదే తరహా అరాచకాలు, మాఫియా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.రఘునాథపాలెం మండలంలో అనేక మట్టి గుట్టలను అక్రమంగా తవ్వి దోచుకుంటూ, ఇసుక?మట్టి మాఫియాలను ప్రోత్సహిస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై పువ్వాడ



విమర్శలు గుప్పించారు.తన ఆరోగ్యంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేశారని, తనకు ఏదో జరిగిపోయినట్లుగా అసత్య వార్తలు ప్రచారం చేశారని అన్నారు. అయితే తాను ఆరు అడుగుల కటౌట్‌లా నిటారుగా నిలబడి ఉన్నానని, ప్రజల కోసం పోరాడే స్ఫూర్తితో ఎప్పటికీ ప్రజల పక్షాన నిలిచి పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే చరమగీతం పాడ తారని, తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వం లోని ప్రభుత్వం ఏర్పడే వరకు ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం కొనసాగిస్తానని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సీత పాండు కి బీసీ సంఘం నాయకుల ఘన సన్మానం

**సంస్థాన్ నారాయణపురం. జులై 27. (జనంసాక్షి)** సంస్థాన్ నారాయణపూర్ మండలానికి బదిలీపై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) సీత పాండు ని ఈరోజు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నరసింహ కురుమ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెట్రో ఉదయం విలేకరు అందోజు వెంకటాచారి మెట్రో ఉదయం డైరీని ఎస్ఐకి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నరసింహ కురుమ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసు వ్యవస్థ సమాజానికి ఎంతో అవసరం. నూతన ఎస్ఐ సీత పాండు ప్రజలకు న్యాయం చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేస్తారని ఆశిస్తున్నాం. పోలీసు శాఖ చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు బీసీ సంఘం తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం. ప్రజలు, పోలీసులు పరస్పర సహకారంతో ముందుకు సాగితే సమాజంలో శాంతి, భద్రతలు మరింత బలోపేతం అవుతాయి అని అన్నారు.అనంతరం నూతన ఎస్ఐ సీత




పాండు మాట్లాడుతూ నాపై ఉంచిన విశ్వాసానికి, అందించిన ఆత్మీయ స్వాగతానికి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, చట్టాన్ని ప్రతి ఒక్కరికీ సమానంగా అమలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందిస్తానని, ప్రజల సహకారం ఉంటే నేరాల నియంత్రణతో పాటు సమాజంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయగలుగుతాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలెం వీరేశం, యాదవ సంఘం నాయకులు బైకని నరేందర్ యాదవ్, బద్దుల యాదగిరి యాదవ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ ఈసం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ అణచివేత ధోరణితోనే దాడులు

**సూర్యాపేట(జనంసాక్షి):**
టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ను రాజకీయంగా బలహీనపరచాలనే ధోరణితోనే వజ్ర రైస్ మిల్ పై దాడులు జరుగుతున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు అన్నారు.సోమవారం సూర్యాపేట మండలం బాలెంల సమీపంలోని వజ్ర రైస్ మిల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ వాదాన్ని రాష్ట్రవ్యాప్తంగా తెరమీదకి తీసుకువస్తున్నాడనే అక్కసుతోనే ఈ చర్యలకు పూనుకుంటున్నారని అన్నారు.వట్టె జానయ్య యాదవ్ దుర్వినియోగానికి పాల్పడ్డారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నిరాధారమైనవని తెలిపారు.సూర్యాపేటలో మారోజు వీరన్న వర్ధంతి సభ, భువనగిరిలో బహిరంగ సభ, ఇటీవల ఈశ్వరమ్మపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బహుజనుల్లో చైతన్యం తీసుకొస్తున్నారనే కారణంతోనే ఇబ్బందులకు గురి చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.వట్టె జానయ్య యాదవ్ ఎక్కడికి పారిపోలేదని, త్వరలో ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలు తెలియపరుస్తారని అన్నారు.వజ్ర రైస్ మిల్ నుంచి ఏ మిల్లుకు ధాన్యాన్ని తరలించలేదని పేర్కొన్నారు.రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి నాలుగేళ్లుగా ప్రభుత్వానికి వజ్ర రైస్ మిల్ నుంచి బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారని అన్నారు.వజ్ర రైస్ మిల్ ద్వారా వందలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని తెలిపారు.రాజకీయంగా బీసీలు ఎదగకూడదనే ఆలోచనతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.నిత్యం బహుజన కులాల్లో చైతన్యం తీసుకొస్తూ, ప్రజా సమస్యలపై పోరాడే నాయకునిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు కుంభం వెంకన్న, నేలచర్ల మధు ప్రజాపతి, కాంటేకర్ రఘుమోహన్, గుంటూరు విజయ్, వల్లాల సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, కోటేష్, టిఆర్పి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కోలా కరుణాకర్ ముదిరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలు సాగు చేయాలి : ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

### వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి

### టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం : రైతులకు కంది, పెసర, కూరగాయల విత్తనాల పంపిణీ

**టేకులపల్లి, జూలై 27(జనంసాక్షి):**
వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకు ని రైతులు వరి సాగుకు బదులుగా పప్పు ధాన్యాలు, ఆరుతడి పంటలు, తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. సోమవారం టేకులపల్లి మండలంలోని ముత్యాలం పాడు క్రాస్ రోడ్డు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రైతులకు కంది, పెసర, వివిధ రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న వర్షా భావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశంఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణం గా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వర్షాధారిత ప్రాంతాల్లో వరి సాగును నివారించి కంది, పెసర, మినుము, శనగ, నువ్వులు వంటి పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. బోరుబావు ల ఆధారంగా సాగు చేసే రైతులు కూడా వరిసాగుకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అధికం గా నీటిని వినియోగించే వరిపంట సాగు వల్ల భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే ప్రమాదం ఉన్నందున నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించుకోవ డంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుం దని తెలిపారు.ప్రభుత్వం సూచించిన పంటల ప్రణాళికను రైతులు తప్పనిసరిగా పాటించాలని, యూరియాను వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే విడతల వారీగా వినియోగించాలని సూచించారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయ అధికారుల సాంకేతిక సలహాలను పాటిస్తే వాతావరణ మార్పుల ప్రభావా న్ని సమర్థవంతంగా ఎదుర్కో వచ్చన్నారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, వాతా వరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తోంద న్నారు. రైతులు అంతర పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై





దృష్టి సారించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకొని మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన నాణ్య మైన విత్తనాలను జిల్లాలో సమృద్ధిగా అందుబాటు లో ఉంచినట్లు తెలిపారు. రైతులు ధృవీకరించిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, పంటల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, సమగ్ర చీడపీడల నివారణ చర్యల పై వ్యవసాయ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. రైతులకు గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారి నీరుడు అన్నపూర్ణ, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సర్పంచ్ బానోతు పూల బంతి, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు వేదిక కమిటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రగతిశీల రైతులు, మహిళా రైతులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## డాక్టర్ రాధాకృష్ణమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా

**కల్లూరు జూలై 27(జనంసాక్షి):**
కల్లూరు పట్టణంలో నివాసం ఉంటున్న కమ్మ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణ మూర్తిని టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు సోమవారం మర్యాదపూర్వకం గా కలిశారు. పరస్పర ఆత్మీయంగా పలక రించుకొని, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు మద్దినేని రాధాకృష్ణ మద్దినేని శ్రీనివాసరావు బొప్పన రామారావు కాటేపల్లి కిరణ్ మట్టూరి జనార్దన్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### ఐటీడీఏ పీవో బి.రాల్

**భద్రాచలం జూలై 27 (జనంసాక్షి)**
అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎడిఎంహెచ్వో సైదులుతో కలిసి వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో అర్జీదారులు ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులు ఇవ్వకూడదని, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధిపెంపొందించుకోవడానికి, స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే గిరిజనులు అర్జీలు పెట్టుకోవాలని పీవో తెలిపారు. గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి ,అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించి, వారి జీవనోపాధికి తప్పకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్యా నాయక్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్ హౌసింగ్ ఏఈ హేమంత్ , మేనేజర్ ఆదినారాయణ మరియు ఐటీడీఏ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు నరేందర్, లింగా నాయక్, ప్రమీల బాయ్, విజయ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేట్ పాఠశాల ఎండీ ఆత్మహత్య

### కుటుంబంలో విషాదం



**చింతపల్లి, జులై 27(జనంసాక్షి)**
చింతపల్లి మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన ది రైనో బో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ గరీబ్ ఖాజా నవాబ్ (45) ఆత్మహత్య చేసు కున్నాడు. స్థానికంగా విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మహ్మద్ గరీబ్ ఖాజా నవాబ్ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, అప్పుల కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం (జూలై 27) తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన, మధ్యాహ్నం తన పాఠశాలలోని ఓ గదిలో ఫ్యాన్‌కు ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకుని కనిపించినట్లు సమాచారం. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేయడంతో వారు అక్కడికి చేరుకుని చూడగా, ఆయన అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని కిందకు దించి పోలీసులకు సమాచారం అందిం చారు. మృతుడి భార్య మహ్మద్ షబానా ఇచ్చిన ఫిర్యాదులో, ఆర్థిక ఇబ్బందులు మరియు అప్పుల కారణంగా మనస్తాపానికి గురై తన భర్త ఈ ఘాతుక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలపై విచారణ కొనసాగుతోందని చింతపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు...



## గ్రామస్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలి

### కార్యకర్తల సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, జూలై 27(జనంసాక్షి):**
గ్రామస్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం టేకులపల్లి మండలంలోని ముత్యాలం పాడు లో నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గా నియమించబడిన లక్కినేని శ్యామ్ మోహన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యకర్తల సమావేశానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు, స్థానిక నాయకులు చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశం మధ్యలో భారీ వర్షం ప్రారంభమైనా, కార్యక్రమాన్ని నిలిపివేయకుండా వర్షంలోనే ప్రసంగం కొనసాగించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు

టేకులపల్లి,జూలై 27(జనంసాక్షి):
ఇల్లందు ఏరియాలోని సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు అర్హులైన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి క్వార్టర్స్ కేటాయించారు. ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య ఆదేశానుసారం సోమవారం హైటెక్ కాలనీ టేకులపల్లి లో గల సి.ఇ .ఆర్.క్లబ్ నందు ఇల్లందు ఏరియా సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు యం.బి,అలాగే యం. సి, యం.డి. క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించారు. ఈ సందర్భముగా అడిషన ల్ ఎస్ ఓ టు జి. యం., ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. ఆర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబందనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఏరియా ఇంజనీర్ ఐ. వీ. యస్. సి.లక్ష్మణమూర్తి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.సుధాకర్, క్లార్క్ జి. వీరన్న,తిరుపతి ఉద్యోగులు పాల్గొన్నారు.



## సులానగర్ పి హెచ్ సి ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, జూలై 27(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పలకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై రోగుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి తో వైద్య సిబ్బంది ప్రేమపూర్వకంగా, ఆప్యాయంగా వ్యవహరించాలని, సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా



చూడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, సర్పంచ్ పూల్ బంతి, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్ రావు, బానోతు రవి,మాలోతు రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.